APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్
# వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 126 | సెప్టెంబర్ 25 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

## బాలాపూర్ లడ్డూ వేలం.. రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి సొంతం

హైదరాబాద్,: భాగ్యనగరంలో ఎంతో ప్రత్యేకత ఉన్న బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.39 లక్షలకు సామ ప్రణీత్ రెడ్డి దక్కించుకున్నారు. గతేడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ ధర రూ.35 లక్షలు పలుకగా.. ఈ సారి రూ.4 లక్షలు అదనంగా లడ్డూ ధర పలికింది. అర్బన్ గ్రూప్‌కు చెందిన ప్రణీత్ రెడ్డి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నారు. అలాగే ఈ వేలం పాటలో మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), కేవీఏ ఫ్లవర్ మర్చంట్- కందాడ శాలిని వీరేందర్ రెడ్డి (చంపాపేట్), కంచర్ల శివా రెడ్డి (హస్తినాపురం), ది సుషీ కో- సామ దయానంద్ రెడ్డి ఒ సామ వరణంద్ రెడ్డి(లండన్), జీఎన్ఆర్ డెవలపర్స్ - గడ్డం నవీన్ రెడ్డి (హస్తినాపురం), శ్రీకాంత్- పీఎస్‌కే గ్రూప్, ఇబ్రాం ప్రత్యూష్ (బాలాపూర్) పాల్గొన్నారు. చివరకు రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. 21 కిలోల బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం 9 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఐదు కంపెనీలు ఉండటం విశేషం. కేవలం లడ్డూ కోసమే ఎన్ఆర్ఐలు బాలాపూర్‌కు తరలివచ్చారు. 1994లో లడ్డూ వేలం పాట మొదలవగా.. తొలిసారి రూ.450 ధర పలికింది. ఇక అప్పటి నుంచి లడ్డూ ధర అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది రూ.39 లక్షలకు చేరింది.

## జిన్‌పింగ్‌కు ట్రంప్ అరుదైన కానుక.. మూడు అడుగుల బాల్డ్ ఈగల్ శిల్పం బహూకరణ

వాషింగ్టన్: చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరుదైన కానుక అందించారు. వైట్‌హౌస్‌లో గురువారం జరిగిన స్టేట్ డిన్నర్ సందర్భంగా సుమారు మూడు అడుగుల ఎత్తైన బాల్డ్ ఈగల్ శిల్పాన్ని జిన్‌పింగ్‌కు ట్రంప్ బహూకరించారు. అమెరికా జాతీయ చిహ్నామైన బాల్డ్ ఈగల్‌ను ప్రతిబింబించేలా తమ దేశ కళాకారుడు ఈ శిల్పాన్ని రూపొందించారని ట్రంప్ తెలిపారు. ఈ రూపకల్పనలో తాను, అమెరికా ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ కూడా భాగస్వాములయ్యామని చెప్పారు. అమెరికా స్వేచ్ఛా, ఉన్నత ఆశయాలకు ఈగల్ ప్రతీకగా నిలుస్తుందని, ఈ శిల్పానికి బీజింగ్‌లో మంచి స్థానం దొరుకుతుందని తాను ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# రుషికొండ ప్యాలెస్ కూల్చేస్తారా? హైకోర్టు తీర్పు కోసం వెయిటింగ్!



వైసీపీ హయాంలో విశాఖపట్నంలోని రుషికొండను తొలిచేసి.. భారీ ప్యాలెస్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. దీనికిగాను 450 కోట్ల రూపాయల మేరకు ప్రజాధనాన్ని ఖర్చు చేశారు. 2022-23 మధ్య జోరుగా సాగిన ఈ నిర్మాణాన్ని వైసీపీ అధినేత జగన్ మరోసారి 2024 లో ముఖ్యమంత్రి అయితే.. ఇక్కడ నుంచే పాలన సాగించాలన్న ఉద్దేశంతో చేపట్టారు.అయితే.. అది కలగానే మిగిలిపోయింది. దీంతో రుషికొండ రాజకీయంగా వివాదానికి దారితీసింది. 450 కోట్ల మేరకు ఖర్చు చేయడం.. దేనికీ వినియోగించుకునేందుకు వీలు లేని విధంగా నిర్మించడంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని ఏం చేయాలన్న విషయంపై ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదు. దాదాపు రెండున్న రేళ్లుగా ఈ నిర్మాణంపై ప్రభుత్వం అంతర్మథనం చెందుతోంది. దీనిని అలా వదిలేస్తే.. లోపలి భాగాలు దెబ్బతింటున్నాయి. అలాగని ఎవరికైనా లీజుకు ఇవ్వాలంటే.. పెద్దగా ఎవరూ ఆసక్తి చూపని పరిస్థితి నెలకొంది. ఫలితంగా ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయాయి. ఈ వ్యవహారంపై తాజాగా టీడీపీ నేత, విశాఖ ఎంపీ శ్రీభరత్.. ఓ ఇంటర్వ్యూలో కీలక విషయాలు చెప్పారు. రుషికొండను లీజుకు తీసుకునేందుకు ఓ ఐటీ కంపెనీ వచ్చిందని తెలిపారు. అయితే.. నాడు వైసీపీ హయాంలో దీనిని నిర్మించిన విధానమే సరిగా లేకపోవడంతో వెనక్కి తగ్గిందని.. దీనిపై ప్రభుత్వం కూడా ఎలాంటి నిర్ణయం తీసుకోలేక పోవడానికి ఇదే కారణమన్నారు. నాడు పర్యావరణ అనుమతులను యథేచ్ఛగా ఉల్లంఘించడంతో పాటు.. కోర్టులు, న్యాయ నిపుణుల సూచనలను కూడా వైసీపీ సర్కారు పట్టించుకోలేదన్నారు. ఈ నేపథ్యంలోనే రుషికొండ ప్యాలెస్‌పై హైకోర్టులో కేసు ఉందన్నారు. పర్యావరణ అనుకూలంగా కట్టి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేదన్నారు. కానీ, పర్యావరణానికి ముఖ్యంగా విశాఖకు సముద్ర గాలుల నుంచి రక్షణ కల్పిస్తున్న రుషి కొండను తొలిచేయడం పట్ల అటు కేంద్ర పర్యావరణ శాఖ సహా.. న్యాయ నిపుణులు కూడా ఆగ్రహంతో ఉన్నారన్నది ఆయన మాట. ఈ నేపథ్యంలో ఈ నిర్మాణం కూల్చివేతకు ఆదేశాలు వచ్చే అవకాశం ఉందని న్యాయనిపుణులు చెబుతున్నారు. మహారాష్ట్రలో భారీ జంట అపార్ట్ మెంట్లను పర్యావరణ అనను కూలత కారణంగానే కూల్చి వేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రుషికొండ ప్యాలెస్‌ను కూడా కూల్చేసి.. తిరిగి పచ్చదనం పెంచేందుకు కోర్టు ఆదేశాలు ఇచ్చినా ఆశ్చర్యం లేదని.. అందుకే ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతోందని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# అన్ని వైపుల విమర్శలు.. 22ఏ భూముల వివాదంపై ఎట్టకేలకు రేవంత్ సర్కార్ కీలకనిర్ణయం




తెలంగాణలో గత కొంతకాలంగా వేలాది మంది ఆస్తి యజమానులను.. రియల్ ఎస్టేట్ రంగాన్ని కలవరపెడుతున్న 22ఏ నిషేధిత భూముల వివాదానికి చుక్కెదురు కాకుండా పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. అనుమతులు ఉన్నప్పటికీ 22ఏ జాబితా కారణంగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేయగా.. ఈ సమస్యను సమగ్రంగా పరిష్కరించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేశారు. అసలు ఏమిటీ 22ఏ చిక్కుముడి? రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ ప్రకారం.. ప్రభుత్వ, అసైన్డ్, ఎండోమెంట్ (దేవాదాయ), వక్ఫ్ , కోర్టు వివాదాల్లో ఉన్న భూములను నిషేధిత జాబితాలో చేర్చే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. అయితే గతంలో డిజిటలైజేషన్, భూ రికార్డుల నవీకరణ.. ధరణి పోర్టల్ డేటా మైగ్రేషన్ సమయంలో జరిగిన తీవ్రమైన సాంకేతిక, పరిపాలనా లోపాల వల్ల వేలాది ప్రైవేట్ పట్టా భూములు, నివాస ప్లాట్లు కూడా పొరపాటున ఈ 22ఏ నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయి. దీంతో అత్యంత ఖరీదైన లేఅవుట్లలో అన్ని రకాల అనుమతులు పొంది.. కష్టపడి ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యులు తమ ఆస్తులను అమ్ముకోలేక, వాటిపై బ్యాంక్ రుణాలు పొందలేక తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారు. అనుమతులున్న లేఅవుట్లకు ఊరట ఈ సమస్య తీవ్రతను గుర్తించిన రేవంత్ ప్రభుత్వం.. నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన లేఅవుట్లలో ఉన్న ప్లాట్ల రిజిస్ట్రేషన్ల నిలిపివేతపై సమీక్ష చేపట్టింది. ఆమోదిత లేఅవుట్లకు మినహాయింపునిచ్చింది. జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ, డిటిసిపి వంటి అధికారిక సంస్థల నుంచి పక్కా అనుమతులు పొందిన లేఅవుట్లు/ కాలనీలకు 22ఏ కింద పడిన ఆంక్షలను సమీక్షించి.. పెండింగ్ రిజిస్ట్రేషన్లను క్లియర్ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. బాధితుల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి త్వరితగతిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నారు. అనుమతులున్న ప్రతి ఆస్తికి కళ్ళు మూసుకుని రిజిస్ట్రేషన్ జరగదు. సదరు భూమి సర్వే నంబర్, టైటిల్ డాక్యుమెంట్లు, అసలు నిషేధానికి గల కారణాలను రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జాబితా నుంచి తొలగిస్తారు. హై లెవల్ కమిటీ ఏర్పాటు.. వేగవంతమైన చర్యలు ఈ వివాదాన్ని కేవలం రిజిస్ట్రేషన్ల సమస్యగానే కాకుండా సమగ్ర భూ పరిపాలనా సంస్కరణగా చూస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికిగానూ భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) డి.ఎస్. లోకేష్ కుమార్ నేతృత్వంలో త్రీమెన్ కమిటీని నియమించారు. కమిటీ చైర్మన్గా డి.ఎస్. లోకేష్ కుమార్, సభ్యులుగా బి. పాపిరెడ్డి (న్యాయ శాఖ కార్యదర్శి), రాజీవ్ గాంధీ హనుమంతు (స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ) ఈ కమిటీ 22ఏ కేటగిరీకి చెందిన 12 రకాల ప్రధాన భూ సమస్యలపై నెల రోజుల్లోగా నివేదిక ఇచ్చి వివాదరహిత భూములను నిషేధిత జాబితా నుంచి వేగంగా వేరుచేసేందుకు మార్గదర్శకాలను ఖరారు చేయనుంది. రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఊపిరి ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలన నిర్ణయం మూలంగా ముఖ్యంగా హైదరాబాద్ రీజియన్ హెచ్ఎండిఏ పరిధి , వరంగల్, కరీంనగర్ వంటి ప్రధాన నగరాలు, వాటి పరిసర ప్రాంతాలలోని స్థిరాస్తి వ్యాపారంలో మళ్లీ కదలిక రానుంది. లావాదేవీలు నిలిచిపోయిన ప్లాట్లు మళ్లీ అమ్మకాలు, కొనుగోళ్లకు అందుబాటులోకి రావడం వల్ల అటు ఆస్తిదారులకు, ఇటు ప్రభుత్వ ఖజానాకు రిజిస్ట్రేషన్ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. కొనుగోలుదారులకు సూచన ప్రభుత్వం సరళీకరణ చర్యలు చేపట్టినప్పటికీ, కొనుగోలుదారులు ఏదైనా ఆస్తిని కొనుగోలు చేసే ముందు 'భూ భారతి' లేదా ఐ.జీ.ఆర్ఎస్ పోర్టల్‌లలో సదరు సర్వే నంబర్ యొక్క ప్రస్తుత నిబంధనలు, 22ఏ స్థితిగతులను అధికారిక రికార్డుల ద్వారా సరిచూసుకోవడం అత్యంత అవసరం.

# ఇందిరాకూ మోడీకి పోలిక పెట్టిన రాహుల్

ఇప్పటిదాకా రాజకీయ విశ్లేషకులు మాత్రమే ఈ పోలిక తెచ్చేవారు. శ్రీమతి ఇందిరాగాంధీకి నరేంద్ర మోడీకి కొన్ని విషయాలలో సారూప్యం ఉందని చెప్పేవారు. అదేంటి అంటే ఇద్దరూ అత్యంత బలమైన ప్రధానులుగా దేశాన్ని పాలించడం. ఇద్దరి హయాంలో తాము అనుకున్న నిర్ణయాలను సాఫీగా తీసుకోవడం, విపక్షాలకు నియంత్రించే పరిస్థితి లేకపోవడం. ఇక వరసగా మూడు సార్లు మోడీ ప్రధాని అయ్యారు. మధ్యలో బ్రేక్ ఇచ్చి ఇందిరా గాంధీ కూడా మూడు సార్లు దేశానికి ప్రధాని అయ్యారు. ఇద్దరూ సుదీర్ఘ కాలం దేశాన్ని పాలించారు. అంతకు మించి ఇద్దరికీ మరే పోలిక లేదు, ఎందుకంటే ఇందిరా గాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలు, మోడీ అదే కాంగ్రెస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీకి చెందిన అగ్ర నేత. ఇలా ఇందిరాగాంధీ మోడీ విషయంలో విశ్లేషణలు ఉంటే సరికొత్త పోలిక ఒకటి తెచ్చి పెట్టారు ఇందిరాగాంధీ మనవడు గాంధీల ఐదో తరం వారసుడు అయిన రాహుల్ గాంధీ. ఇక రాహుల్ గాంధీ కాంగ్రెస్ అగ్ర నేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు కూడా రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం తీరు మీద ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ మీద తీవ్ర విమర్శలు చేస్తూ ఢిల్లీలో ఒక ప్రెస్ మీట్ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీకి మోడీకి ప్రజా వ్యతిరేకత ఎందుకు రాదు అని ప్రశ్నించారు. యాంటీ ఇంకెంబెన్సీకి మోడీ అతీతులా అన్నట్లుగా మాట్లాడారు. 1966 జనవరిలో ప్రధాని అయిన ఇందిరాగాంధీ 1977 మార్చిలో అంటే సరిగా 11 ఏళ్ళ రెండు నెలలకు యాంటీ ఇంకెంబెన్సీ కారణంగా గద్దె దిగి మాజీ ప్రధాని అయ్యారు.ఇదే విషయం రాహుల్ గాంధీ చెబుతూ మోడీ రెండు టెర్ముల తరువాత ఎందుకు వ్యతిరేకత రాదు అని లాజిక్ పాయింట్ తీశారు. అంటే 2024 లో బీజేపీ ఓడిపోవాలి కదా అలా ఎందుకు జరగలేదు అన్నది రాహుల్ తీస్తున్న వాలీడ్ పాయింట్ అన్న మాట. ాశ్రీంశీ =ఘుస - బాధ్యతలు షేర్ చేస్తేనే బంధం స్ట్రాంగ్.. కోర్ట్ సందేశం ఇదే! ఇక ఇందిరాగాంధీ 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో దేశానికి ఘన విజయం అందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అలాంటి ఐరన్ లేడీని తరువాత ఎన్నికల్లో జనాలు ఓడించారు కదా అని ఆయన అంటున్నారు. అటువంటి గొప్ప నేత ఇందిరా గాంధీ కూడా ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొన్నారు అని గుర్తు చేస్తున్నారు. అదే యాంటీ ఇంకెంబెన్సీ సూత్రం మోడీకి బీజేపీకి ఎందుకు వర్తించదు అని అడుగుతున్నారు. ఒక వైపు హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీజేపీకి వ్యతిరేకంగా వ్యతిరేక పవనాలు ఉన్నా తీరా ఎన్నికల సమయానికి అవి అకస్మాత్తుగా ఎలా మాయమయ్యాయని రాహుల్ గుచ్చి మరీ ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వ్యతిరేకత సర్వసాధారణమని, అలాంటిది బీజేపీకి మాత్రం ఎలా వర్తించడం లేదని ఆయన నిగ్గదీస్తున్నారు. ఇక యాంటీ ఇంకెంబెన్సీ ఉన్నది నిజం. కానీ అసలు కారణం ఓట్ల దొంగతనం జరగడమేనని తాము ఓడిపోతున్నట్లుగా తమ పార్టీ ఒక నిర్ధారణకు వచ్చిందని రాహుల్ అంటున్నారు. ాశ్రీంశీ =ఘుస - హైదరాబాద్ ధనికుల దూకుడు.. దేశ టాప్ 100లో ఏడుగురు తెలుగు వ్యాపార దిగ్గజాలు ఎమర్జెన్సీని మరిచారా : అయితే రాహుల్ గాంధీ తన నాయనమ్మ ఇందిరమ్మ ఓటమి గురించి అన్నీ చెప్పి ఎమర్జెన్సీని మరిచారని అంటున్నారు. ఇందిరాగాంధీ 1977లో ఓడిపోవడానికి కారణం సహజంగా వచ్చే ప్రజా వ్యతిరేకత కంటే ఆమె ఏకంగా 20 నెలల పాటు విధించిన ఎమర్జెన్సీ ప్రధాన కారణం అని మేధావుల నుంచి వస్తున్న మాట. ఇందిరాగాంధీ కనుక ఎమర్జెన్సీ విధించకపోతే కనీస మెజారిటీ తో గెలిచేవారు అని అంటున్నారు. ఎమర్జెన్సీ ప్రతిపక్షాలను అందరినీ కలిపిందని అదే లేకపోతే విడిగా విపక్షాలు బరిలోకి దిగితే మరోసారి కాంగ్రెస్ గెలిచేదని విశ్లేషిస్తున్నారు. ఇక మోడీ విషయానికి వస్తే బీజేపీ బలంతో పాటు విపక్షాల బలహీనత కూడా గెలిపిస్తోంది అని అంటున్నారు. 2024 నాటికి విపక్షాల మధ్య ఒక లెక్క దాకా ఐక్యత వచ్చిందని దాని ఫలితమే బీజేపీకి 240 సీట్లు అని అంటున్నారు. ఆనాడు కాంగ్రెసేతర పక్షాలు అన్నీ కలసి ఇందిరను గద్దె దించాయని, ఇపుడు బీజేపీయేతర పక్షాలు కలిస్తే మోడీ కూడా మాజీ అవుతారని అంటున్నారు. కానీ పెద్దన్న కాంగ్రెస్ ఆ చొరవ తీసుకుంటుందా అని ప్రశ్నిస్తున్న వారు ఉన్నారు. కాంగ్రెస్ దృష్టిలో ఆలోచనల్లో ఓట్ల చోరీ జరిగింది అన్నది అయితే ఉండొచ్చు. కానీ రాజకీయంగా చూస్తే ఈ సమీకరణల గురించి కూడా కాంగ్రెస్ ఎందుకు ఆలోచించదు అన్నది రాజకీయ పండితుల మాట.

# రాహుల్ సైడ్.. ప్రియాంక ఇన్.. కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది..?



కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యూహాల్లో నిశ్శబ్దంగా ఒక భారీ మార్పు చోటుచేసుకుంటోంది. రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ అధిష్ఠానం ఒక సరికొత్త రోల్ డివిజన్ కు శ్రీకారం చుట్టింది. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతగా జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే బాధ్యతలను రాహుల్ గాంధీ చూసుకుంటుంటే.. క్షేత్రస్థాయిలో రాష్ట్రాల పోరును తన భుజస్కంధాలపై వేసుకునేందుకు ప్రియాంక గాంధీ వాద్రా సిద్ధమవుతున్నారు. ాశ్రీంశీ =ఘుస - బాధ్యతలు షేర్ చేస్తేనే బంధం స్ట్రాంగ్.. కోర్ట్ సందేశం ఇదే! ఈ కొత్త రాజకీయ సమీకరణం వెనుక ఒక పక్కా వ్యూహం దాగి ఉంది. సాధారణంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను కూడా 'మోదీ వర్సెస్ రాహుల్' పోరుగా మలచి జాతీయ అంశాల చుట్టూ తిప్పడం బీజేపీకి అలవాటైన శైలి. ఈ తంత్రానికి చెక్ పెట్టడానికే ప్రియాంకను ముందు వరుసలో నిలుపుతున్నారు. జాతీయ వివాదాల జోలికి వెళ్లకుండా.. ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళా సంక్షేమం వంటి ప్రత్యక్ష ప్రజా సమస్యలనే ప్రధాన ఆయుధాలుగా మార్చుకోవడంలో ప్రియాంక సిద్ధహస్తురాలు. దీనివల్ల అసెంబ్లీ ఎన్నికల అజెండా స్థానిక అంశాల చుట్టూనే తిరిగేలా చేయడంలో కాంగ్రెస్ సఫలమవుతోంది. గతంలో హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో నిమగ్నమైన వేళ.. ప్రియాంక నడిపిన దూకుడు ప్రచారమే పార్టీకి అద్భుత విజయాలను అందించింది. నాయనమ్మ ఇందిరా గాంధీని గుర్తుచేసే హావభావాలు, సాధారణ ప్రజలతో, ముఖ్యంగా మహిళా ఓటర్లతో సులభంగా మమేకమయ్యే నైజం ఉత్తర, మధ్య భారతంలో ఆమెకు ప్రత్యేక ఇమేజ్‌ను తెచ్చిపెట్టాయి. దీనికితోడు స్థానిక నాయకుల మధ్య ఉండే గ్రూపు తగాదాలను సమర్థవంతంగా చక్కదిద్దడంలోనూ ఆమె అనుసరించే శైలి మంచి ఫలితాలనిస్తోంది అయితే, కేవలం వ్యక్తుల గ్లామర్ మాత్రమే ఎన్నికలను గెలిపించలేదనేది గత అనుభవాలు చెబుతున్న పాఠం. బూత్ స్థాయి మేనేజ్‌మెంట్, బలమైన సంస్థాగత నిర్మాణం లేకపోతే ఎంతటి నాయకత్వ చరిష్మా అయినా ఒంటరిగా విజయాన్ని అందించలేదని గత ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఫలితాలు నిరూపించాయి. అందుకే ఈసారి ప్రియాంక క్రేజ్‌ను వాడుకోవడంతో పాటు క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని పటిష్టం చేసుకోవడం కాంగ్రెస్‌కు ప్రధాన సవాలుగా మారనుంది. పార్టీ సంక్షోభంలో ఉన్న ప్రతిసారీ ఒక 'ట్రబుల్ షూటర్'లా కనిపించే ప్రియాంక ఫ్యాక్టర్‌ను ఈసారి పూర్తిస్థాయి మాస్ లీడర్‌గా ప్రయోగించాలని అధిష్ఠానం నిర్ణయించింది. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ పోరాటం, రాష్ట్రాల స్థాయిలో ప్రియాంక వ్యూహాత్మక ప్రచారం.. ఈ 'డబుల్ ఇంజన్' వ్యూహం రాబోయే ఎన్నికల సమరాల్లో కాంగ్రెస్‌కు ఏ మేరకు పునరుజ్జీవాన్ని ఇస్తుందో కాలమే నిర్ణయించాలి.

# షర్మిల కమిటీలు.. కాలయాపనేనా ..!




ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వైఎస్ షర్మిల పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆమె పార్టీ నాయకత్వాన్ని, కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. ఒకవైపు కుమార్తె అంజలి వివాహ వేడుకల్లో బిజీగానే ఉన్నప్పటికీ.. మరోవైపు రాజకీయంగా పార్టీపై తన పట్టు నిలుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమం లోనే షర్మిల కొత్తగా కమిటీలను ఏర్పాటు చేశారు. అయితే.. ఈ కమిటీలు ఇప్పటి వరకు చార్జి తీసుకోకపోవడతో ఇవి కాలయాపన కోసం వేసిన కమిటీలా? లేక.. నిజం గానే పనిచేస్తున్నాయా? అనేది ఆసక్తిగా మారింది. రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసిన షర్మిల.. దీనికి కీలక బాధ్యతలు అప్పగించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇటీవల సీనియర్ నేత, సీడబ్ల్యూసీ సభ్యుడు ఎన్. రఘువీరారెడ్డి ఛైర్మన్‌గా 10 మంది సభ్యులతో కూడిన ఒక ప్రత్యేక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఎన్నికల విధివిధానాలు, అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయి సమన్వయాన్ని పర్యవేక్షించాలన్నది షర్మిల పెట్టుకున్న లక్ష్యం. అయితే.. ఇప్పటి వరకు రఘువీరా రెడ్డి బాధ్యతలు చేపట్టిన పరిస్థితి కనిపించలేదు. .క్షేత్రస్థాయి పర్యటనలు - సమీక్షలు కూడా చేయడం లేదు. ముఖ్యంగా గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ఏకైక అజెండాగా పనిచేయాలని ఆమె జిల్లా, నగర కమిటీలకు దిశానిర్దేశం చేశారు. ఆయా కమిటీలు రఘువీరా కమిటీతో కలిసి పనిచేయాలన్నారు దేశ టాప్ 100లో ఏడుగురు తెలుగు వ్యాపార దిగ్గజాలు కానీ, ఆ తరహా పరిస్థితి కనిపించడం లేదు. వివిధ జిల్లాల్లో (ఉదాహరణకు నంద్యాల) పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాల్లో ఆధిపత్య దోరణి కొట్టొచ్చినట్టు కనిపించింది. స్థానిక పరిస్థితులు అర్థం చేసుకోవాలని నాయకులు కోరుతున్నారు. పార్టీ సిద్ధాంతాలను నమ్మి పార్టలో ఉన్న కొందరికి అన్యాయం చేస్తున్నారని.. మెజారిటీ నాయకులు చెబుతున్నారు. కొత్త వారికి కూడా అవకాశాలు ఇవ్వాలని కోరుతున్న వారు మరికొందరు ఉన్నారు. ఇలా.. కమిటీలు వేసినా.. అవి పనిచేయక పోవడం.. క్షేత్రస్థాయి నాయకత్వంలో ఆధిపత్య ధోరణులు పెరగడం వంటివి చర్చకు దారి తీస్తున్నాయి.

## త్వరలో ఏర్పాటు కానున్న రాజమండ్రి పోలీస్ కమిషనరేట్




గోకవరం సెప్టెంబర్ 24 జి ఎస్ బి వార్త :రాజమండ్రి: కమిషనరేట్ పరిధిలోని 30 పోలీస్ స్టేషన్లు త్వరలో ఏర్పాటు కానున్న రాజమండ్రి పోలీస్ కమిషనరేట్లో మొత్తం 30 స్టేషన్లను ముగ్గురు ఐజూల పరిధిలోకి తీసుకొచ్చారు. సెంట్రల్, సౌత్ సబ్ డివిజన్లలోని 7 స్టేషన్లతో జోన్-1, నార్త్, ఈస్ట్ విభాగాల్లోని 12 స్టేషన్లతో జోన్-2, కొవ్వూరు పరిధిలోని 11 స్టేషన్లతో జోన్-3ను ఏర్పాటు చేశారు. శాంతిభద్రతల సమర్థ పర్యవేక్షణే లక్ష్యంగా ఈ విభజన పూర్తి చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

## గోకవరంలో లారీ ఢీ.. వృద్ధుడికి తీవ్ర గాయాలు

### అంబేద్కర్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలు..
### చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి
### . రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
### ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికుల విజ్ఞప్తి



గోకవరం, సెప్టెంబరు 24 జి ఎస్ బి వార్త : గోకవరం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సైకిల్‌పై వెళ్తున్న సుమారు 50 ఏళ్ల వృద్ధుడిని లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో వృద్ధుడి రెండు కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ప్రమాదానికి కారణమైన లారీని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు స్థానికులు తెలి పా రు

## అచ్చుతాపురంబస్సు రెగ్యులర్గా నడపండి




గోకవరం సెప్టెంబర్ 24 జి ఎస్ బి వార్త : గోకవ రం నుండి ఆ చ్యుతాపురం వే ళ్లే బస్సు ప్రతిరోజు అచ్చుతాపురం మీదుగా రాజమండ్రి ఉదయం ఒకటి ట్రిప్పు తిరిగి సాయంత్రం ఒకటి ట్రిప్ రాజమండ్రి నుండి తిరిగి వస్తుంది ఆ విధంగా కాకుండ ప్రతి రోజు అన్ని ట్రిప్పులు అచ్చుతాపురం మీదుగా రాజమండ్రి తిరగాలని గ్రామస్తులు ఆర్టీసీ డిపో మేనేజర్ ను కోరుకుంటున్నారు

## గంగవరం అడవుల్లోపులి కదలికలను పర్యవేక్షిస్తున్న అధికారులు

### , గిరిజనులకు హెచ్చరికలు.. జారీ చేసి న అధికారులు.



రంప చోడవరం సెప్టెంబర్ 24 జి ఎస్ బి వార్త : రంపచోడవరం డివిజన్ గంగవరం అటవీ ప్రాంతంలో రేడియో శాటిలైట్ కాలర్ ఉన్న పెద్ద పులి సంచరిస్తోంది. అటవీ శాఖ అధికారులు దీని కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గిరిజన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అడవిలోకి ఒంటరిగా వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు

## భారీ వర్షాలు, గోదావరి వరదలపై ప్రజల భద్రతకు అన్ని ముందస్తు చర్యలు

### కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్

అమలాపురం సెప్టెంబర్ 24 ( జి ఎస్ బి వార్త )లిగత 24 గంటల్లో జిల్లాలో 114 మి.మీ. సగటు వర్షపాతం సెప్టెంబర్ 26 నాటికి మొదటి ప్రమాద హెచ్చరికకు అవకాశం: కలెక్టర్, సెప్టెంబర్ 27 నాటికి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద చేరే అవకాశం ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం గౌతమి, వశిష్ట నదుల్లో పంట్ల రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేత రానున్న మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండా లీ, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దు ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు, వినాయక నిమజ్జనాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ నిమజ్జన ఘాట్ల వద్ద నీటిలోకి దిగకుండా జాగ్రత్తలు పాటించాలి వినాయక నిమజ్జనాలకు క్రేన్లు, భద్రతా ఏర్పాట్లు సిద్ధం పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రస్తుతానికి సెలవు 'అవేర్' యాప్ ద్వారా వాతావరణ హెచ్చరికలు తెలుసుకోవాలి అత్యవసర సమస్యల పరిష్కారానికి జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు, కంట్రోల్ రూమ్ నంబర్: 08856-293104 ఫిర్యాదు అందిన రెండు గంటల్లో సమస్య పరిష్కారానికి చర్యలు పోలీస్, అధికార యంత్రాంగానికి ప్రజలు సహకరించాలి:



## భారీ వర్షాన్ని సైతం లెక్కచేయక లారీ యూనియన్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం



జగ్గంపేట (కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా జగ్గంపేటలోని లారీ ఓనర్స్ కల్చరల్ భవనంలో లారీ యూనియన్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని నిర్వహించిన భారీ అన్నసమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షం కురుస్తున్నప్పటికీ, భక్తుల ఉత్సాహానికి, నిర్వాహకుల దీక్షకు అది అడ్డుకాలేకపోయింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా లారీ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ... 1982లో ప్రారంభమైన తమ లారీ యూనియన్ ఆధ్వర్యంలో గత నాలుగు పదుల కాలంగా ప్రతి ఏటా వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏటికేడు భక్తుల సంఖ్య మరియు కార్యక్రమ పరిమాణం పెరుగుతోందే తప్ప ఎన్నడూ తగ్గలేదని, ఏటా వేలాది మందికి అన్న ప్రసాద వితరణ చేయడం తమకు ఎంతో తృప్తినిస్తుందని పేర్కొన్నారు. కేవలం ధార్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, లారీ వృత్తిలో ఉన్న కార్మికులు, డ్రైవర్లు, క్లీనర్లు ప్రమాదాలకు గురైతే తమ యూనియన్ ద్వారా తక్షణ సహాయం అందిస్తూ వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటున్నామని లారీ యూనియన్ నాయకులు వెల్లడించారు. ఎంతటి ప్రతికూల వాతావరణం, భారీ వర్షం ఉన్నప్పటికీ భక్తుల సహకారంతో అన్నసమారాధన కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం కె వి రాజు, కోశాధికారి మూరిశెట్టి గణేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజులతో పాటు మూరిశెట్టి రాధాకృష్ణ, సుంకర శ్రీనివాసరావు, గండి చక్రధర రావు, బి. ఆంజనేయ రాజు, పులవర్తి శ్రీనివాసరావు, జే. సురేష్ కుమార్ మరియు ఇతర యూనియన్ సభ్యులు, ప్రతినిధులు విశేషంగా పాల్గొన్నారు.

## వెంకన్న సేవలో ఆరని శ్రీనివాస్ దంపతులు



ఆత్రేయపురం (జిఎస్బి వార్త) సెప్టెంబర్ 24 : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న తిరుపతి నియోజకవర్గ శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసు. అనంతరం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు , ఆలయ ధర్మకర్తలి సభ్యులు శిష్ట కుటుంబరావు , పెండ్యాల భవాని స్వామి ఎమ్మెల్యే కి శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసి ప్రసాదాలు అందజేశారు.

## ఎడతెరిపి లేని వర్షాలకు కుప్పకూలిన ఇళ్ళు



సామర్లకోట, సెప్టెంబర్ 24, జి ఎస్ బి వార్త : తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సామర్లకోటలో ఒక తాటాకు ఇల్లు కుప్పకూలింది. అలాగే బలుసుల పేటలో తెదేపా నాయకులు కాళ్ళ రవీంద్రకు చెందిన పెంకుటిల్లు నేలమట్టమైంది. సామర్లకోట పట్టణంలోని బ్రౌన్ పేట అంబేద్కర్ కాలనీలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అందుగుల అబ్బు అనే వ్యక్తికి చెందిన ఇల్లు గురువారం తెల్లవారుజామున కుప్పకూలింది. ఇంటి గోడలు, పైకప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో ఇంట్లోని సామాన్లు ధ్వంసమయ్యాయి. అలాగే రవీంద్ర పెంకుటిల్లు కులాగా ఇళ్లల్లో కాపురముంటున్న కుటుంబీకులకు అదృష్టవశాత్తు ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. ఇల్లు నేలమట్టం కావడంతో వారికి నిలువ నీడ లేకుండా పోయిందని, చిన్నపిల్లలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బాధితులు అందుగుల ఆవేదన వ్యక్తం చేశారు. కాగా భాధిత కుటుంబాలకు తహశీల్దార్ కె చంద్రశేఖర రెడ్డి తక్షణ సహాయంగా బియ్యం, కిరాణా సమాన్లను విఆర్వో నూతలపాటి లోవరాజు ద్వారా అందజేశారు. అలాగే భాధిత కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల కిరణ్, పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, నాయకులు సందర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా ఎమ్మెల్యే చిన రాజప్పతో చర్చించనున్నట్టు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట నాయకులు నూతలపాటి అప్పారావు, దాట్ల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు లింగం శివప్రసాద్, తదితరులున్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రంగనాగ్ పరిశీలన...

### సమస్యల పరిస్కారానికి ఆదేశం

సామర్లకోట, సెప్టెంబర్ 24, జి ఎస్ బి వార్త : తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన సామర్లకోట పట్టణంలోని పలు కాలనీల్లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ గురువారం పర్యటించారు. ముందుగా బ్రౌన్ పేట అంబేద్కర్ కాలనీలో వర్షాలకు కూలిపోయిన ఇంటిని ఆయన పరిశీలించారు. ఇల్లు కోల్పోయి రోడ్డున పడిన బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన వంతుగా రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం తరపున కూడా ఆదుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణంలో నీట మునిగిన జగనన్న కాలనీ, సత్యనారాయణపురం, ఎఫ్సీఐ కాలనీ ప్రాంతాల్లో ముంపునకు గురైన ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు, తహసీల్దార్ సి హెచ్ చంద్రశేఖర్ రెడ్డి లతో పాటు స్థానిక నాయకులతో కలిసి కాలినడకన పర్యటించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలోనే బురదమయమైన రోడ్లలో ఆయన తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైల్వే బ్రిడ్జి కింద డ్రైనేజీ మూసుకుపోవడం వల్లే కాలనీలు జలమయ మయ్యాయని గుర్తించిన అధికారులు, వెంటనే క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టారు. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా రంగనాగ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, కంటే జగదీశ్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, అందుగుల జార్జి చక్రవర్తి, నూతలపాటి అప్పారావు, దాట్ల శ్రీనివాస్, గొల్లపల్లి కామరాజు, నిమ్మకాయల కిరణ్, విఆర్వో లు పాల్గొన్నారు.



## మానవతా దృక్పథం తో మెలగాలి




పెద్దాపురం, సెప్టెంబర్ 24, జి ఎస్ బి వార్త : దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో మెలగాలని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీహరి అన్నారు. ప్రపంచ సంకేత భాషల దినోత్సవం సందర్భంగా పెద్దాపురం మండలం పులిమేరు లోని శాంతివర్ధన దివ్యాంగుల పాఠశాల ఛైర్మన్ వీరబాబు అధ్యక్షతన మండల లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీహరి వివిధ చట్టాలపై వివరించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే న్యాయం పొందగలుగుతామన్నారులోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందగలుగుతారన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా అవుతుందన్నారు. దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. వారి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్నారు. అనంతరం బాలలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తటపర్తి సత్యనారాయణ, పెద్దాపురం ఎస్ఐ పాపారావు, న్యాయవాదులు అత్తిలి ప్రభూజి, మడికి రాంబాబు, విశాలాక్షి, మూర్తి, పారా లీగల్ వాలంటీర్లు నూతలపాటి అప్పలకొండ, కేవివి లక్ష్మీ , శ్రీహర్ష, శాంతివర్ధన దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాలయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో డిసిసిబి ఛైర్మన్ పర్యటన...



పెద్దాపురం, సెప్టెంబర్ 24, జి ఎస్ బి వార్త : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలోని ముసలమ్మ గుడి ప్రాంతం వద్ద ఉన్న పలు ఇళు మోకాళ్ల లోతు వరకు వర్షపు నీటిలో మునిగిపోయాయి. ముంపు ప్రాంతాన్ని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పెద్దాపురం మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ముంపు పరిస్థితులను ప్రత్యక్షంగా వారు పరిశీలించి, స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముంపు కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాలని సంబంధిత అధికారులను తుమ్మల బాబు కోరారు. అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ముంపు నీటిని త్వరితగతిన తొలగించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ లకు ప్రత్యేక అధికారులు





సామర్లకోట, సెప్టెంబర్ 24, జి ఎస్ బి వార్త : మండల పరిషత్ ఎంపీపీ ఎంపీటీసీల పదవీకాలం బుధవారం ముగియడంతో ఎంపీడీవో కార్యాలయాలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. దానిలో భాగంగా సామర్లకోట మండల పరిషత్ కార్యాలయ ప్రత్యేక అధికారిగా కాకినాడ జిల్లా భూగర్భ జలాల అధికారి పి రాధాకృష్ణను, కార్యాలయ ప్రత్యేక అధికారిణిగా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో డి శ్రీ లలితను నియమించారు. కాగా వారు గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే వి సూర్యనారాయణ, సామర్లకోట మండల పరిషత్ అధికారులు సిబ్బంది వారికి సాదరంగా స్వాగతం పలికారు. గతంలో ఎంపీడీవో గా ఇదే పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసిన శ్రీ లలిత తిరిగి అదే మండల పరిషత్ కార్యాలయానికి ప్రత్యేక అధికారిగా రావడంతో సిబ్బంది నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పంట పొలాల్లో అధిక వర్షం నీరు కాలువకు మళ్లింపు



ఆత్రేయపురం (జిఎస్బి వార్త) సెప్టెంబర్ 24 : బుధవారం నాడు వెలిచేరు గ్రామంలో లోతట్టు పంట పొలాల్లో అధికంగా వర్షం నీరు చేరడంతో ఆత్రేయపురం మండలం క్లస్టర్ ఇంచార్జ్ ముల్లపూడి భాస్కరరావు ఆదేశాల మేరకు జెసిబి వినియోగించి వర్షపు నీటిని కాలువలోకి పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెలిచెరు పిఏసిఎస్ ఛైర్మన్ నాగిరెడ్డి సత్యనారాయణ ,బీసీ సెల్ అధ్యక్షులు మిద్దె గోపాలకృష్ణ గౌడ్ , కొండేటి సత్తిబాబు , వద్దిపర్రు పిఏసిఎస్ ఛైర్మన్ , వెలిచెరు హార్టికల్చర్ కదలి రేణుక రాఘవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కరప ప్రత్యేక అధికారిగా జిల్లా ఎంప్లైమెంట్ డి ఈ టీ జి శ్రీనివాస్ రావు

కరప (జిఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ , డైరెక్టరేట్ అఫ్ ఎంప్లాయిమెంట్ ఢ ట్రైనింగ్ (డి ఈ ఢటీ ),జి. శ్రీనివాసరావు కరప మండలం ప్రత్యేక అధికారిగా భాద్యతలు తీసుకున్నారు. 24 గురువారం కరప మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కరప మండలం గొర్రిపూడి, వేములవాడ తుల్యాబాగ కాలువలు లోతట్టు పంట పొలాల పరిశీలించారు. కరప ఎంపీడీఓ జె శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీఓ లు సలాది శ్రీనివాస్ రావు, కర్రి శ్రీనివాస్ రావు లు, ఏ ఓ నరసింహారావు, జి రామ్ జి సిబ్బంది పాల్గొన్నారు.



